# TOLET

## *Two Bed Room Family Portions*
***(Ground Floor)***

## *in Independent House*

*- Area : 1300 sq.ft.*

*- North facing portion*

*- North and West Roads*

*- Car Parking*

*- Large Hall , Spacious Rooms and Kitchen*

*- Spacious Balconies and open areas*

*- Best Quality Wooden/Electrical/Sanitary and CP fittings/Flooring/Decorative Lighting etc*

*- Spacious Storage Areas*

***READY FOR OCCUPATION***

Address :
Yadlapati's Home ; 1-9-286/2/P
Near Ramnagar Gundu
Vidyanagar ; Hyderabad - 500 044

*Contact : 040 - 27071500 :: Mobile : 9948577517*

సంపుటి : 15
సంచిక : 1-2
మే : 2015

# రచన
ఇంటింటిపత్రిక

270-272

పేజీలు : 176
వెల :
` 90/-

ముఖచిత్రం :: బాపు బొమ్మ!... :: చిత్రకారుడు : బాపు (1961)

చిరునామా : 1-9-286/2/P ; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర);
హైదరాబాద్ - 500 044 :: ఫోన్ : 040 - 2707 1500
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com : Visit : www.rachana.net*

**సంపాదకీయం..... 5**

## బాపు ఉత్తర రచన

పేజీలు : 83-175

## శీర్షికలు

కిరణ్‌ప్రభ కవిత –
కరుణాకర్ రేఖాచిత్రం 7
పజిలింగ్ పజిల్ – 270-273
నిర్వహణ : సుధామ 8
సాహితీ వైద్యం
– వసుంధర 31

## సీరియల్ రచనలు

మరో పుష్కరమ్
– బి.వి.ఎస్. రామారావు 11
అంకుశం – వి. రామలక్ష్మి 71
అమెరి'కాకమ్మ'కబుర్లు
– వంగూరి చిట్టెన్ రాజు 80

## కథలు

నాన్న – ఎ.జి. కృష్ణమూర్తి 24
కథాపీఠం కథ ... కొత్త దృశ్యం
– విహారి 36
కథాపీఠం కథ ... ఐ లవ్ యూ...
– సిహెచ్. కళ్యాణచక్రవర్తి 42
అప్రాచ్యం – వసుంధర 46
కథాపీఠం కథ ... ఓబయ్య
– శాంతినారాయణ 52
కథాపీఠం కథ ... కాముని తోట
– కె.వి. రమణరావు 65

వచ్చే సంచికలో.......... బాపు ఉత్తర రచన – ఏడవ భాగము

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika. All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**'రచన' కార్యాలయం**
**చిరునామా**
1-9-286/2/పి : విద్యానగర్
(రాంనగర్ గుండు దగ్గిర)
హైదరాబాద్ -500 044
ఫోన్ : 040 - 2707 1500
✪ ✪ ✪
*సంపాదకుడు*
**వై. వి. యస్. ఆర్. యస్. తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

బాపుగారి బొమ్మల్లో అమ్మాయి బొమ్మ ప్రత్యేకత ప్రత్యేకమైనదని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదుగదా!

1960లలో ప్రతీ అమ్మాయీ తాను బాపు బొమ్మలా ఉంటాననుకునేది(ట).

అబ్బాయిలంతా బాపు అమ్మాయి బొమ్మ లాంటి అమ్మాయినే పెళ్లిచేసుకోవాలని మహా ఉబలాటపడి పోతుండే వారు (ఇక్కడ 'ట' అక్కర్లేదుట).

అలా కుర్రకారంతా అందాన్ని 'బాపు అమ్మాయి' అని పిల్చుకునే తరుణంలో ఓ విశేషం జరిగింది.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక (25-01-1961) సంచికలో ఓ పేజీ నిండుగా ఓ అందమైన అమ్మడి బొమ్మా, దాన్ని ఆరాధిస్తున్న ఇద్దరబ్బాయిలూ దర్శనమిచ్చారు.

అబ్బాయిలు, అమ్మాయిలు అన్న తేడా లేకుండా ఆ బొమ్మ అందరి హాస్టల్స్ గోడల మీదా అతికించ బడిందన్నది నిఖార్సయిన నిజం!

ఆ బొమ్మ 'బాపు బొమ్మా!' అన్న కథకు వేయబడింది.

కథారచయిత 'తటవర్తి' అనబడే తటవర్తి రామచంద్రరావు.

ఆయనే తర్వాతి కాలంలో 'విమలా రామం' పేరుతో అనేకానేక కథలూ, నవలలూ రాశారు.

అదిగో... అప్పటి నుంచీ కుర్రకారు నోళ్లలో అందమైన అమ్మాయి అంటే 'బాపు బొమ్మ' అనే మాటలు నానిపోయాయి.

ఆ మీదట ఓ కొంటె కోణంగి రెండు మాటలెందుకనుకుని సింపుల్‌గా 'బామ్మ' అనడం మొదలెట్టేడు.

ఆ మాటే బహుళ ప్రాచుర్యం పొందింది.

ఈనాటికీ అందమైన అమ్మాయిని 'బామ్మ' అనడం కద్దు!

అంతెందుకు... అప్పుడు తమకి నచ్చిన 'బామ్మ'ను పెళ్లాడి, ఇప్పుడు నిజం బామ్మగా రూపాంతరం చెందిన 'బామ్మ'ను ఈనాటికీ 'బామ్మా!' అని (అందరి ముందూ కాకపోయినా) పిలుచుకుంటున్న షష్టిపూర్తి జరుపుకున్న ఆనాటి కుర్రాళ్లూ, 'ఛీ... పోదురూ... పిల్లలు వింటారు' అనే 'బామ్మ'లూ మన మధ్య చాలామందే ఉన్నారు.

'బామ్మ' ఆరాధకులూ, వాళ్ల 'బామ్మ'లూ ఆనాటి వారి తీపిగుర్తులను నెమరేసుకుంటూ కిసుక్కున నవ్వుకునేందుకే ఈ సంచిక ముఖచిత్రంగా 'బామ్మ' ప్రత్యక్షమైంది.

బామ్మగారి పిల్లలూ, ఆ పిల్లల పిల్లలూ ఆవిడని ఇప్పుడిక 'నాన్న బామ్మా!' ; 'తాత బామ్మా!' అని పిలవడం మొదలెడితే మా పూచీ ఏం లేదు!

**270-272**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# రచనాభిమానులైన చందాదారులు తరచూ అడిగే ప్రశ్న...

## "మా చందా కాలపరిమితి ఎప్పుడు పూర్తవుతుంది.... ???"

**మీ చందా కాలపరిమితి పూర్తయిందని/పూర్తవుతోందని తెలుసుకోవడానికి సులువైన మార్గం:**

ప్రతీ నెలా మీరందుకునే 'రచన' సంచిక కవరు మీది మీ చిరునామా పైన మీ చందా సంఖ్యతో బాటుగా చందా పూర్తయ్యే/పూర్తయిన సంచిక సంఖ్య ఉంటుంది. ఈ సంఖ్యను మీరందుకున్న సంచిక సంఖ్యతో సరిచూసుకుంటే మీ చందా కాలపరిమితి ఏ సంచిక వరకూ ఉన్నదో / ఏ సంచికతో పూర్తయిందో తెలుస్తుంది. దాని ప్రకారం మీ చందా కాలపరిమితిని తగు విధంగా పొడిగించుకోవడానికి వీలవుతుంది.

**ఎందుకిలా... ?**

ఎప్పటికప్పుడు చందాదారులకి రిమైండర్లు పంపాలంటే శ్రమ, టైము సంగతి అటుంచితే పోస్టేజికి మాత్రమే కొన్ని వందల... వందల రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. అంత ఖర్చును 'రచన' భరించడం కష్టమన్నది రచనాభిమానులకు విదితమే కదా!... అందుకే ఈ ఏర్పాటు చేయడం జరిగింది. చాలామంది ఈ పద్ధతికి అలవాటు పడినా ఇంకా చాలామంది అలవాటు పడాల్సిన అగత్యముంది.

**'రచన'ను బహుమతిగా పొందుతున్న చందాదారులు :**

ఎందరో రచనాభిమానులు తమ బంధువులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు 'రచన'ను బహుమతిగా పంపమని చందా కడుతున్న విషయం అందరికీ విదితమే! వారు కట్టిన చందా కాలపరిమితి ముగిసిన మీదట 'రచన' అందుకుంటున్న వారు తమంత తామే చందా కాలపరిమితిని పొడిగించుకోవడం ధర్మం కదా!... కాబట్టి మళ్లీ మొదట కట్టిన వారే పొడిగింపు చందా కూడా కట్టాలనుకోకుండా ఆలోచించి తగు నిర్ణయం తీసుకోగలరు!

బకాయిదారులైన చందాదారులు :

**చందా కాలపరిమితి ముగిసిన చందాదారులు – కారణాలు ఏవైనాగానీ – పొడిగింపుకు అనుకూలురు కాకపోతే కనీసం ఆ విషయం మాకు తెలియజేస్తే ఇక మీదట వారికి పత్రిక పంపడం నిలుపు చేస్తాము.**

చెక్కులు/డి.డి.లు/ఎం.ఒ.లు పంపే చందాదారులకు సూచనలు :

– చెక్కుల మీద కేవలం **M/s. RACHANA** అని మాత్రమే రాయాలి. ముందుగానీ, తర్వాతగానీ ఏవిధమైన విశేషణాలూ (**the Editor ; payable at Hyderabad ; Telugu monthly etc., etc.,**) రాయకూడదు. అలా రాసిన చెక్కులను బ్యాంకు అంగీకరించదు.

- **Payable at Hyderabad** అన్నది డి.డి.లకు మాత్రమే వర్తిస్తుందని గమనించగలరు.

– ఎం.ఒ.లలో అవి పంపేవారి వివరాలేమీ స్పష్టంగా పోస్టల్ వారు రాయరు. అంచేత ఎం.ఒ.లు పంపేవారు విధిగా పూర్తి వివరాలతో ఉత్తరం కూడా రాయాలి. ఉభయుల సౌలభ్యం కోసం అందరూ ఉత్తరాలలో తమ ఫోన్ నెం. రాయగలరు.

270-273 (మే, 2015) సంచిక వరకూ చందా కాలపరిమితి పూర్తయిన వారందరికీ ఆ వివరాలు తెలుపుతూ, ఎంత సొమ్ము పంపడం సమంజసమో సూచిస్తూ ఉత్తరాలు రాయడం జరిగింది. ఖర్చు తడిపి మోపెడయింది. అది వేరే సంగతి!

విదేశీ చందాదారులకు ఇలా రాయాలంటే ఖర్చు తడిపి 'మోపెడు'తో సరిపెట్టుకోదు - 'విమాన' మంతవుతుంది. ఆ కారణంగా వారంతా తమ ఇ-మెయిల్ 'ఐడి'లు తెలియజేస్తే బకాయి వివరాలు తెలియజేయగలమని మనవి.

ఈ విషయమై చందాదారులందరూ పెద్ద మనసు చేసుకుని తక్షణం స్పందించి, సహకరించగలరని ఆశిస్తూ...

– సంపాదకుడు

# కిరణ్ ప్రభ చిటారుకొమ్మ చిరునామా

అముద్రిత (2006) కవితా సంపుటి (కవితా సంపుటి) సౌజన్యంతో

రేఖాచిత్రం



## కదిలించిన క్షణాలు...

**నా** వసంతాన్ని
నువ్ సొంతం చేసుకున్నప్పుడు
నేను బాధపడలేదు!
గుండె గదిలో
కాల సర్పాలను వొదిలినప్పుడూ
నేను భయపడలేదు!
జీవన వనిలో
పెను తుఫాను సృష్టించినప్పుడు
నేను బెదిరిపోలేదు!
అనురాగపు గులాబీని
ద్వేషాగ్నులలో మాడ్చినప్పుడూ
నేను కిమ్మనలేదు!
నా ప్రేమలో
నిజాయితీని శంకించినప్పుడు మాత్రం..
భరించలేక చలించిపోయా నేస్తం..!!

(ఫిబ్రవరి 1985)

# రచనాభిమానులకు ముఖ్యగమనిక!

బాపుగారి ఉత్తరరచన నవంబరు, 2014 (ప్రత్యేక సంచిక) నుంచీ
ప్రతీ నెలా ప్రచురిస్తూ వస్తున్నాము. ఆరవ భాగంగా ఈ ప్రత్యేక సంచిక ప్రచురణ.
మొదటి భాగంలో రంగుల పేజీలు న్యూస్‌ప్రింట్ మీద అంత నదరుగా రాలేదని కొందరు
రచనాభిమానుల అభిప్రాయంతో మేమూ ఏకీభవిస్తున్నాము.
దానిక్కారణం పత్రిక ధరను వీలైనంత తక్కువగా నిర్ణయించాలనుకోవడమే!
ఈ నెల మొత్తం పేజీలను నియంత్రిస్తూ, రంగుల పేజీలను ఖరీదెక్కువైన మంచి కాగితం మీద
ముద్రించాము. ఆ కారణంగా ఈ సంచికను మూడు సంచికల పెట్టుగా గణించడం జరిగింది.
జూన్, జూలై సంచికలు మామూలు సంచికలుగా వెలువడతాయి.
ఆగస్టు సంచిక బాపుగారి ఉత్తరరచన పరంపరలో చివరిదైన తొమ్మదవ భాగం
ఇలాగే ప్రత్యేక సంచికగా వెలువడుతుంది.

## చందాదారులు కండి!
## కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

విడి ప్రతి వెల : రు. 30/- :: US $ 7

స్వదేశీ చందా వివరాలు :

24 సంచికలకు :: రు. 700 మాత్రమే!
(రు. 20 ఆదా!)

36 సంచికలకు :: రు. 1050 మాత్రమే!
(రు. 30 ఆదా!)

48 సంచికలకు :: రు. 1400 మాత్రమే!
(రు. 40 ఆదా!)

60 సంచికలకు :: రు. 1750 మాత్రమే!
(రు. 50 ఆదా!)

100 సంచికలకు :: రు. 2800 మాత్రమే!
(రు. 200 ఆదా!)

జీవిత చందా : రు. 7000 మాత్రమే!

విదేశీ చందా వివరాలు :

సర్‌ఫేస్ మెయిల్ ద్వారా

12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 400

ఎయిర్ మెయిల్ ద్వారా

12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 450

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

## చందా కూపను
(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)

పేరు :......................................................................................

పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా :

.........................................................................

.........................................................................................

.........................................................................................

.........................................................................................

Sub. Code No.

Amount ` ..................................................................

D.D/Cheque/M.O. No : ........................ Date.................

To be drawn in favour of "**M/s. RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add ` **50/-** (for amounts upto ` 1000/-) and ` **.65/-** (for amounts above ` 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

**270-272**

1-9-286/2/P,
రాంనగర్ గుండు దగ్గర; విద్యానగర్,
హైదరాబాద్ - 500 044
ఫోన్ : 040 - 27071500

Your e-mail ID : ..................................................................

Statement about ownership and other particulars about Rachana Entinti Patrika

**FORM - IV (SEE RULE - 8)**

| | | |
|---|---|---|
| Place of Publication | : | Hyderabad |
| Periodicity of Publication | : | Monthly |
| Printers Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |
| Publisher's Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |
| Editor's Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |
| Names and Address of Individuals who own the News Papers and Partners or share holders holding more than one percent of the total capital. | : | Y.V.S.R.S. Sai<br>1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 44 |

I, Y.V.S.R.S. Sai, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-

Date : 01-03-2015 Signature of the Publisher.



రాగతి పండరి

స్మారక

కార్టూన్ పురస్కారం

` 1,116/-

పురస్కార ప్రదాతలు :

కుటుంబ సభ్యులు

'రచన'

263-265 సంచికలోని

గోపి

కార్టూన్‌కి



# బాపు



## ఉత్తర రచన

### ఆరవ భాగము


SBT
PAY
रुपये RUPEES
दिनांक Date : 9.6.2008
या धारक को OR BEARER
अदा करें
रु. Rs. 1/-
5.70002912280
खाता सं. A/c. No.
ब.प. L.F.
का. ह. INTLS.
स्टेट बैंक ऑफ़ त्रावणकोर
State Bank of Travancore
राजा अण्णामलै पुरम (ईस्ट), चेन्नई
Raja Annamalai Puram (East), Chennai - 600 006
Br. Code - 688
SNS/MSB/XX
017276 600009013 10

# ఆదిమానవుడు (మూకీ చిత్రకథ)



**మా** అబ్బాయి చి॥ చైత్ర మద్రాసు చిల్డ్రన్ గార్డెన్ స్కూల్లో చదివాడు. అప్పుడు (1994) నాలుగో తరగతిలో ఉండగా ప్రాజెక్ట్ వర్క్‌గా కేవ్ మ్యాన్ (ఆదిమానవుడు) బొమ్మలు వేసుకురమ్మన్నారట. పని బాపు తాతగారికి అప్పగించి చేతులు దులుపుకున్నాడు. అప్పుడు బాపు మిగతా పనులు పక్కనపెట్టి, ఎక్కడెక్కడి పుస్తకాలో తిరగేసి రెండు రోజులు ఈ పనిమీదే ఉండిపోయారు. బొమ్మలు చైత్రకి యిచ్చి, “మీ టీచర్ అడిగితే ‘నేనే చేశాను టీచర్’ అని చెప్పు. అందుకే ఎక్కడా నా పేరు రాసుకోలా” అన్నారు.

వాడా మాటలు సిన్సియర్‌గా నమ్మేశాడు. టీచర్‌కి తాతగారి మాటలు అప్పగించాడు. ఆమె హాయిగా నవ్వుకుంది.

బాపురమణలకు అత్యంత ఆత్మీయమైన స్కూలు అది. ఆ బొమ్మల్ని స్కూలుకి ఇవ్వకూడదా అని నన్నడిగారు. కాని ఇవ్వబుద్ధి కాలేదు. ఇప్పుడిలా సగర్వంగా ప్రదర్శించుకోగలుగుతున్నాను.

– శ్రీరమణ



## Seven Stars Syndicate

18, IV Cross, Trustpuram
Madras 24 : 16.7.62

KODAVATIGANTI KUTUMBARAO

To
The Secretary, Seven Stars Syndicate,
Vijayanagar, Hyderabad-7.

Dear Sir,

I am happy to hear that you are holding a Bapu Art Exhibition. I welcome this venture of yours and wish it all success. For a long time I felt that Bapu is unique among modern artists; he has universalised art in such a manner that all sections, races and even nations of people can understand what he is trying to convey. His sense of beauty is superb. Your Syndicate will be honouring themselves by honouring Bapu.

Yours sincerely,
K. Kutumbarao

N. SANJIVA REDDY,
CHIEF MINISTER.

HYDERABAD

13th July 1962.

I am very happy to know that Bapu's Art Exhibition is being conducted on 22nd of this month. I wish the function all success.

(N. Sanjiva Reddy)
Chief Minister.

The Secretary,
Bapu's Art Exhibition,
Vidyanagar. Hyderabad 7.

---

GOVERNOR OF KERALA

RAJ BHAVAN
TRIVANDRUM

July 18,1962

Dear Sir,

I am glad my esteemed friend, Dr. B. Ramakrishna Rao has consented to preside over Bapu's Art Exhibition. I wish I could be present. However, I send my best wishes for its success.

Yours sincerely,

(V.V. Giri)

The Secretary,
Bapu's Art Exhibition,
Vidyanagar,
Hyderabad - 7

Seven Stars Syndicate

DASARATHI

దక్షిణ భారతంలోనే గాక అఖిలభారతంలోనే
అగ్రశ్రేణికి చెందిన చిత్రకారులు శ్రీ బాపు.
భాషా పరిధికి అతీతమైన చిత్రవేదనం అన్ని
ప్రాంతాలవారికీ అర్థమిస్తుంది కదా! ఈ కారణంగా
శ్రీ బాపూ చిత్రాలు అఖిల భారత ఖ్యాతిని పొందినవి.
ఇక తెలుగు వారి విషయం చెప్పనే అక్కరలేదు.
బాలలకు తాతలకూ ఆనందాన్ని కలిగించే బాపూ
చిత్రాలను సెవెన్‌స్టార్స్ సిండికేట్ వారు హైదరాబాదు
నగరంలో ప్రదర్శించటం ఎంతైనా ముదావహం.
అందరికంటే నాకు ఎక్కువ ఆనందం కలిగించేది —
బాపూ నాకు సన్నిహిత మిత్రులు. నా "గాలిబ్ గీతాల"కు
వారు చేసిన రూప కల్పన అశేష జనుల ఆదరాన్ని
పొందడంలో తోడు నా గ్రంథానికి ఎనలేని
ఖ్యాతిని ఆర్జించి పెట్టినవి. మిత్రులు కాంచనపల్లి
రామకృష్ణ వ్యయప్రయాసల కోర్చి
చిత్రకళా ప్రదర్శనాన్ని వెంకటరామారెడ్డి
మహిళా కళాశాలలో ఏర్పాటు చేసి హైదరాబాదు
నగరవాసులకు బాపూ చిత్రకళను సమగ్రంగా
పరిశీలించే అవకాశాన్ని కల్పించారు. వారికి
నా ధన్యవాదాలు.

దాశరథి
16.7.62

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020